# చిట్టీ చిట్టిని గాజులు

అక్కపెద్ది వెంకటేశ్వరశర్మ



సుమలతకి భర్త ధోరణి విసుగ్గా వుంది!

పెళ్లయిన మూడో నెలకే భర్తంటే అసంతృప్తి, సాంసారిక జీవితం మీద క్రమంగా అయిష్టతా ఏర్పడుతున్నయ్.

ఆమెలో అసంతృప్తికీ, అయిష్టతకీ కారణం ఏమిటో పైకి స్పష్టంగా చెప్పుకోలేకపోతున్నా పెళ్లికి ముందు కోటి కోర్కెలతో కలలుకన్న దాంపత్య జీవితం యిది మాత్రం కాదనిపిస్తోందామెకి.

పుట్టి పెరిగింది ఆర్థికంగా ఏ యిబ్బందీ లేని యింట్లో కావడం మూలానా చిన్నప్పట్నించీ ప్రతి పనినీ కొద్దిగానైనా 'ఫోర్స్'తో 'డేషింగ్ నేచర్'తో చేయడం అలవా టైందామెకి.

దానికి తోడు కాన్వెంట్ చదువు, ఆపైన గర్ల్స్ కాలేజీలో చేసిన గమ్మత్తులు, జీన్స్, టాప్స్ వేసుకుని అల్లరిగా తిరుగుతూ ఫ్రెండ్స్‌తో ప్రతి పనికీ, 'ఛాలెంజ్'లు చేసుకోవడాలూ సుమలతలో ఓ విధమైన కాన్ఫిడెన్స్‌నీ జీవితంపట్ల తనదైన సొంత ఫీలింగ్స్‌నీ కల్గచేసినయ్.

ఘరానామొగుడిలో చిరంజీవిని చూసినపుడూ, డేంజరస్ ఆల్బం వింటూ మైకేల్ జాక్సన్ పాటకి పాదాలు లయబద్ధంగా ఊగుతున్నప్పుడూ, ఇమ్రాన్ ఖాన్ క్రికెట్‌లో వరసగా వికెట్లు పడగొట్టినప్పుడూ, మైక్ టైసన్ రింగ్‌లో తన ప్రత్యర్థిని చిత్తుగా ఓడించినప్పుడూ... యిలా ప్రతిరంగంలోనూ 'ఫోర్స్' ఉన్న విజయాలనే తను ఎంజాయ్ చేసేది!

డిగ్రీ పూర్తయిపోగానే "మంచి సంబంధం వచ్చింది. కుర్రాడు బేంక్ ఆఫీసర్. లక్షణమైన జోడీ... మరేం మాట్లాడకుండా ఒప్పేసుకో" అని తల్లి ప్రకాష్ ఫోటో చూపించగానే మారు మాట్లాడకుండా తలూపిందామె.

అందుకు కారణం ప్రకాష్!

పేరుకు తగ్గట్టుగానే అందంగా, నాజూగ్గా, తెల్లగా, సన్నగా కన్పిస్తాడు ప్రకాష్. బాగా ఎండలో ఓ పావుగంట సేపు నడిచినా కంది పోయేంత ట్రాన్స్‌పెరంట్‌గా కన్పిస్తుందతడి తెల్లటి ఒంటిరంగు.

"మరీ ఆడపిల్లలా ఉన్నాడే నాజూగ్గా..." కాబోయే మొగుడి ఫోటోని చూపిస్తే సుమలత ఫ్రెండ్ రమణి టీజింగ్‌గా కామెంట్ చేసింది.

దాంతో ఆలోచనలో పడింది సుమలత.

తనకి చిన్నప్పటినించీ అన్నిటిలోనూ 'ఫోర్స్', రవంత 'రఫ్‌నెస్' యిష్టం... అలాంటి తనకి ప్రకాష్‌తో జీవితం పంచుకోవటం...

ఆమె సందేహాలనన్నిటినీ నవ్వుతూ కొట్టి పారేసింది తల్లి,

"పిల్లాడు నాజూగ్గా ఉన్నాడం టావా... పెళ్లయికాస్త ఒళ్లుచేస్తే ఏ అబ్బాస్ లానో, అరవిందస్వామి లానో స్మార్ట్‌గా తయారవుతాడు. అలా మెత్తగా ఉండే మగాడైతేనే నీలాంటి పెంకి పిల్లకి సరైన జోడీ అవుతాడు. నీ మాటవింటాడు. నిన్ను నెత్తిన పెట్టుకుని పూజిస్తాడు కూడా."

తల్లి భరోసా యిచ్చినా మనసులో తుల్లో ఆ వెలితి అలానే ఉండిపోయింది సుమలతలో. సందిగ్ధతలోంచి తేరుకోకముందే

# నిగారిస్తున్న చెక్కిళ్లు... యవ్వనపు పొంగులు

10వ కథ

కిస్ మీ స్టోరీస్



పెళ్లయిన తర్వాత మూడు రాత్రులు గడిచే సరికే పూర్తిగా అర్థమైపోయింది సుమలతకి...

ప్రకాష్ రూపంలోనే కాదు... స్వభావం కూడా చాలా మృదువైనదేనని. సున్నిత మనస్కుడూ, రూపసి, అందగాడు, మంచి ఉద్యోగం, భార్య మీద అమితమైన అనురాగం... అన్నీ బాగానే ఉన్నయ్.

కానీ ఒకే ఒక్క లోపం కొట్టొచ్చినట్టు కన్పించేదామెకి.

అది తనంత తానుగా బోల్డ్‌గా... చొరవగా ముందుకు రాలేని భర్త స్వభావం!

ఇంత మృదు స్వభావి బేంక్ ఆఫీసర్‌గా ఎలా నెగ్గుకొస్తున్నాడో అర్థం కావడం లేదామెకి.

ప్రకాష్‌తో పెళ్లి అయిపోయింది!

** ** *** ***

తనంత తానుగా బెడ్‌మీద ఒళ్లు విరచు కుంటూ వెనక్కి వాలి రెచ్చగొట్టేలా గ్రీన్ సిగ్నల్ యిస్తేగానీ చొరవ చేసేవాడు కాదు.

మొదటిరాత్రి అతడు కబుర్లతో టైం వేస్ట్ చేస్తూంటే బద్ధకంగా ఆవులిస్తూ అంది మత్తుగా...

"అబ్బా... లైటార్పి పడుకుందామండీ... నిద్రొస్తోంది."

"నిద్రా!" అన్నాడు ప్రకాష్ ఆశాభంగం చెందినవాడిలా... తను అయిష్టతని ప్రకటించితే ఏం చేస్తాడో చూడాలనే కుతూహలంతో లైటార్పి నిజంగానే అటుకేసి తిరిగి పడుకుంది.

ఏమనుకున్నాడో ఏమో మోచేతి మీద ఆమెవేపుకి తిరిగి నడుమ్మీద తాకీ తాకనట్టు చెయ్యేస్తూ పిలిచాడు మత్తుగా.

"సుమా... ప్లీజ్..."

మాట్లాడలేదామె. ఊపిరి బిగబట్టి ఎదురు చూస్తోంది అతడు తన మీద దాడి చేస్తే అందంగా ఆహ్వానించాలని!

"ప్లీజ్... యీ రాత్రి నిద్రేంటి" అంటున్నాడేగానీ నడుమ్మీద చేయి ముందుకి కదలడం లేదు. చేతివేళ్లు గుప్పెటగా బిగుసుకోవడం లేదు.

అలా ఏదేదో అంటూనే ఉన్నాడతను బుజ్జగిస్తూన్నట్టుగా.

ఊపిరి బిగబట్టి ఎదురు చూస్తున్న సుమలత మనసులోనే నవ్వుకుంటోంది.

జబర్దస్తీగా ఆ నడుమ్మీద చేతిని నొక్కేస్తూ అతడి వేపుకి తిప్పుకోవచ్చుగా... బ్రతిమాలాడటం దేనికి?...

తొలిరాత్రి పెళ్లాం తెల్లటి చీరలో రతీదేవిలా ఘుప్పుమనే మల్లెపూలతో తాకీ తాకనంత దూరంలో పడుకుంటే ఊపిరాడని కౌగిట్లో బిగించేసి ఉక్కిరిబిక్కిరి చేసేసి 'నీ నిద్రని నేపోగొడతా చూస్కో" అని రెచ్చిపోకుండా "ప్లీజ్ ప్లీజ్" అని చెవిలో యీ గొడవేంటి?

అసలు పక్కమీద మగాడెలా ఉండాలి?

చిరంజీవి మోతెక్కిపోయేలా డాన్స్ చేసినట్టుండాలి.

ఇమ్రాన్‌ఖాన్ టపటపా వికెట్స్ పడగొట్టినంత ఎగ్రెసివ్‌గా ఉండాలి.

మైక్‌టైసన్ రింగ్‌లో ప్రత్యర్థిని దారుణమైన 'పంచెస్'తో చిత్తుగా ఓడించేవ్వటి 'ఫోర్స్'తో చెలరేగిపోవాలి.

కానీ "పువ్వమ్మా.... ముట్టుకుంటే నలిగిపోతావమ్మా!" అనేంత మృదుస్వభావం గొప్పదైతే కావచ్చేమో... కానీ తనక్కావాల్సింది మాత్రం ఖచ్చితంగా యిదికానే కాదు!

కాస్సేపు బ్రతిమాలాక ఆమెనించి రెస్పాన్స్ రాకపోయేసరికి నిరాశగా రూఫ్‌కేసి చూస్తూ వెల్లకిలా పడుకుని కళ్లు మూసుకున్నాడు ప్రకాష్ అటుకేసి తిరిగి పడుకున్న సుమలతకి పూర్తిగా అర్థమైంది.

భార్య ఎంకరేజ్ చేస్తే తప్ప "మానవుడిలో చలనం" ఏర్పడదని! ఆ ఆలోచన వచ్చిన మరుక్షణం నిద్రలో జరిగినట్టుగా అతడివేపుకి జరిగి కాలుని అతడి తొడ మీద వేసింది.

ఆ కదలికలో పైట జారిపోయి ఎత్తయిన

రొమ్ములు జాకెట్‌లోంచి నిండుగా కన్పిస్తున్నయ్. చీర పిక్కల మీదకి జారి చందనం పాలిష్ కొట్టినట్టు నున్నటి పిక్కల నునుపుకి కోరికరెట్టింపవుతోందతడిలో.

"గ్రీకువీరుడు... నా రాకుమారుడూ" అంటూ నాగార్జున కోసం టాటూ చేసిన అల్లరంతా ప్రకాష్ కోసం తనూ చేయాలన్పిస్తోందామెకి. అయినా నరాల్లో రేగుతూన్న వెచ్చటి కోరికని అపుకుంటూ కన్రెప్పల్ని తెరిచింది మెల్లిగా.

అమె ముఖంలోకే చూస్తున్న ప్రకాష్ నవ్వాడు మెల్లిగా.

"నిద్ర పట్టట్టం లేదా?"

మీద పడి పులిలా మింగేయాలన్పించేంత ఉక్రోషం వచ్చిందామెకి. పక్కలో పెళ్లాం రెచ్చగొట్టే భంగిమలో ఉన్నా యింకా మీనమేషాలు లెక్క పెడుతూ పరామర్శలు చేసే మగాడినేమనుకోవాలి? అసలు మగతనం ఉందా తన మొగుడిలో??

ఎర్రబడ్డ కళ్లతో కోరికనంతాని నింపుకున్నట్టు అంది తనంత తానే బయటపడుతూ.

"ప్చ్.. ఏంటో పిచ్చి పిచ్చిగా వుంది... ఒళ్లంతా బిగదీసుకుపోయినట్టు..." బద్ధకంగా రెండు చేతులూ పైకెత్తి ఒళ్ళువిరుచుకుంది. అలా చేయగానే సముద్రపు అలలు కదిలినట్టు జాకెట్‌లో రొమ్ములు బింకంగా పొంగినయ్.

అప్పటికి ధైర్యం వచ్చిందేమో ఆమె మీదకి ఒరుగుతూ అన్నాడు ప్రకాష్.

"నీ పిచ్చి పోగొట్టే మంచి మందు నా దగ్గరుంది... యివ్వనా"

*** *** *** ***

ఆ అనుభవం ప్రతిసారీ ఒక్కో కొత్త రూపంలో, రెచ్చగొట్టే జడివానలా ఊపిరాడనీయని ఉప్పెనలా రక్తాన్ని మరిగించేబదులు మల్లెపువ్వుతో సుతారంగా చెంపని మీటినట్టు, మంచు పువ్వుతో పెదవి అంచుని రాపాడించినట్టుండేది.

స్వభావంలో, రూపంలో తన భర్త తనకి పూర్తిగా కాంట్రాస్ట్‌గా ఉన్నాడని అర్థమవగానే ఏదో అసంతృప్తి ఆమెలో.

భార్యని గట్టిగా కౌగిట్లో బిగిస్తే నలిగిపోతుందేమో, గాఢంగా పెదాలని పళ్లతో నొక్కేస్తే గాట్లు పడతాయేమో, శృంగారపు పతాక స్థాయిలో సైతం వేగంగా కదిలితే ఆమె ఎక్కడ అలసిపోతుందేమోన్నంత 'మృదువుగా' ప్రవర్తించేవాడు ప్రకాశం. ఆ ఒక్క లోపం తప్ప అతడిలో కాగడా వేసి వెతికినా మరే వెలితీ కన్పించలేదు సుమలతకి...

తనంటే అమితమైన ప్రేమ... సినిమాలకి



## ఇదే నా తీర్పు

స్త్రీలకు సరైన సామాజిక న్యాయం చేకూర్చాలనే ఇతివృత్తం అన్నారు టి. ప్రసాద్. ఈయన కథ, దర్శకత్వంలో తయారయ్యే చిత్రంలో జయసుధ, రవి, రాజ్‌కుమార్ ముఖ్యపాత్రధారులు. రచన జి. రామలక్ష్మి.

తీసికెళ్తాడు... చీరలు కొనిపెడతాడు... పెళ్ళయ్యాక హనీమూన్‌కి ఊటీ తీసికెళ్లాడు. రకరకాల కబుర్లతో తనని మురిపించాడు. తను గారాలు పోతే సహించాడు. తను అలకపూనితే బ్రతిమాలాడు. తను కోపగిస్తే బుద్ధిమంతుడిలా చెంపలేసుకున్నాడు. తను నుంచోమంటే నుంచున్నాడు. తను కూచోమంటే కూచుంటున్నాడు...

కానీ... కానీ.. యింకా తనకెందుకో అసంతృప్తి!

అందగాడు... సరసుడు... ప్రేమ ఉన్నవాడు... హోదా ఉన్నవాడు... అయినా తనలో యీ వెలితి ఎందుకు?

భర్త ఆఫీసుకి వెళ్లిపోగానే ఓ రోజు తన చేతిగాజుల వేపు చూసుకుంది సుమలత.

అప్పటికి పెళ్లయి మూడు నెలలు పూర్తయినయ్.

తొలిరాత్రి తనని అలంకరిస్తూ అమ్మ తొడిగిన రెండు డజన్ల గాజులూ చేతులకి అలానే ఉన్నయ్!

అన్నిటికన్నా ఆశ్చర్యం మూడు నెలలు

**ఆమెను అర్థం చేసుకోడానికి ఆ మాత్రం చాలా?**

కాపురం చేశాక కూడా వాటిలో ఒక్క గాజు కూడా కనీసం చిట్లకపోవడం!!

అలిసిపోని ఒళ్లూ... నలిగిపోని దుప్పటీ... చిట్లిపోని గాజులూ... ప్చ్... మూడు నెలల క్రితం తను కన్నెపిల్ల... ఇప్పుడు కాదు... అంతే తేడా. అంతకు మించి మరిచిపోలేని మధురమైన డ్రైవింగ్ ఎక్స్‌పీరియన్స్, మనసుని క్రష్ చేసే తాలీ అనుభవం ఒక్కటీ లేదు.

ఏం చేయాలి? ఎలా తన మనసులో బాధని భర్తకి అర్థమయేలా చెప్పాలి?

అసలు పక్క మీద మగాళ్లంతా యిలా నాజూగ్గానే ఉంటారా తన భర్తలాగానే? అదే నిజమైతే లోకంలో ఆడవాళ్లంతా తనలానే అసంతృప్తిని ఫీలవుతుంటారా?

అసలు మగాడంటే ఎలా ఉండాలి?

శరీరాన్ని చుట్టేసిన వడగాలిలా ఉండాలి.. నిలువెల్లా కమ్మేసే ఉప్పెనలా ఉండాలి... గిలగిల్లాడించేంత ఫోర్స్‌తో కుమ్మేసే కలేజా ఉండాలి!

పచ్చి మిరపకాయ బజ్జీని కసిక్కున కొరికితే కారంతో నోరు జివ్వుమనిపించినా ఆ రుచిని ఆస్వాదించడంలో ఎంత మాధుర్యం ఉంటుందో... బెడ్ మీద మగాడి ఎగ్రెసివ్‌నెస్‌ని భరించడం కష్టంగా ఉన్నా అంత యిష్టంగా ఉండాలి!

తమ బెడ్‌రూంలో ఒక్క రోజైనా దుప్పటీ నలిగిపోవడం తనకి తెలియదు.

జడలో మల్లెపూలు రేకలు రాలి పక్కంతా పరచుకోవడమసలే లేదు.

తెల్లారాక ఒళ్లు తీపులు పుట్టటం కథలో చదివిందంతే...

ప్రతి అనుభవం ఓ పిల్ల తెమ్మర సుతారంగా నిమిరి మెల్లిగా వెళ్ళిపోయినట్లుండేదంతే. అంత నాజూగ్గా బిహేవ్ చేస్తేనే భార్యని ప్రేమగా చూసుకున్నట్టని ప్రకాష్ అభిప్రాయం. ఆ అభిప్రాయాన్ని పోగొట్టడమెలా?

ఆలోచిస్తున్న సుమలతకి మెరుపులాంటి ఆలోచన తట్టింది!

*** *** *** ***

హఠాత్‌గా భార్య కోల్డ్‌వార్ డిక్లేర్ చేసేసరికి విలవిల్లాడిపోయాడు ప్రకాష్. నిజానికి పెళ్ళయిన మూడు నెలలుగా భార్యని ప్రేమగా, ప్రాణంలా చూసుకుంటున్నాడతను.

అలాంటి భార్య కారణం చెప్పకుండా అలకపాన్పు ఎక్కేసరికి ఏం చేయాలో తెలియక ఉక్కిరి బిక్కిరయిపోయాడు.

సంగతేంటో చెప్పమని బ్రతిమాలాడు. నువ్వేం కోరినా కాదనని ప్రామిస్ చేశాడు. నా తప్పేమైనా ఉంటే క్షమించమని కాళ్ల

పట్టుకున్నంత పని చేశాడు.

నాలుగు రోజులు అలా బాధ పడుతూన్న భర్తని చూస్తుంటే "ఛ అనవసరంగా తను అతడిని నొప్పిస్తోందేమో" అని జాలిపడింది సుమలత. అంతలోనే యినుముని వంచాలంటే బాగా వేడెక్కించక తప్పదనే విషయాన్ని గుర్తుకు తెచ్చుకుని బింకంగా 'వార్'ని కంటిన్యూ చేసింది.

ఐదో రోజుకి యిక ఉండబట్టలేకపోయాడు ప్రకాశం.

"మీ అమ్మావాళ్ళకి టెలిగ్రాం యిస్తానని" బయల్దేరాడు కూడా.

"నా కోరిక తీరుస్తానంటేనే నా 'వార్'ని 'పీస్'గా మార్చేది" అంది సుమలత చర్చలకి అంగీకరించినట్టు నటిస్తూ.

ఆ మాటకే సంతోషంతో ఉబ్బితబ్బిబ్బయిపోతూ మెరిసే కళ్ళతో అడిగాడతను.

"ఏం చేస్తే నీ కోపం పోతుంది?"

ఠకీమని జవాబు చెప్పిందామె.

"యుద్ధం..

"వాట్?" అర్థం కానట్టు అయోమయంగా చూశాడు ప్రకాష్. భర్తతో యుద్ధం చేయాలని కోరికా!

"అదేం కోరిక.. అయినా యుద్ధమంటే కత్తులూ గదలూ తుపాకులు తోనా."

"అవేమీ కాదు... మల్లయుద్ధం" అంది సుమతల క్రీగంట చూస్తూ.

"మల్లయుద్ధమా... అదేం పిచ్చికోరిక... నాజూకైన ఆడపిల్లవి... మగాడితో"

"మీరంతకన్నా గొప్పేంకాదులేండి" కేర్‌లెస్‌గా అంది. ఆ మాటకే పురుషాహంకారం రెచ్చగొట్టినట్టయి పౌరుషంగా అన్నాడు ప్రకాష్.

"నిన్ను పువ్వులా చూసుకుంటున్నాను ప్రేమగా... ముట్టుకుంటే కందిపోతావనేంత అపురూపంగా. అంతేకానీ... నాతో పెట్టుకున్నావంటే పచ్చడైపోతావ్..."

"అంత మగాళ్లా... చూస్తూనే ఉన్నానుగా మూడునెలలుగా... ఒట్టి పప్పు ముద్ద" పొంగుకొస్తున్న నవ్వాపుకుంటూ అందామె.

తన మగతనాన్నే సవ్వాల్ చేస్తున్న ఆమె వాగుడుకి పూర్తిగా ఒళ్లు మండిపోయింది ప్రకాష్‌కి. తన మంచితనాన్ని ఆమె చేతకానితనంగా భావిస్తుందని అర్థంకాగానే ఎర్రబడ్డ కళ్ళతో అన్నాడు.

"ముష్టియుద్ధమంటే... దెబ్బలు తగిలితే ఆ తర్వాత ఏడిస్తే లాభం లేదు."

"చూద్దాం. ఎవరు ఏడుస్తారో... ఎవరు ఓదార్చవలసి వస్తుందో" పెదవిని పంటి కింద నొక్కి అంది రెచ్చగొడుతూ.

**బిగువైన హృదయం, పల్చటి పెదాలు, వెంటాడే కళ్లు ఆమెవి!!**

"ఎక్కడ..." చొక్కా విప్పుతూ అన్నాడు ప్రకాష్ యుద్ధానికి సిద్ధపడుతూ.

"బెడ్ యీజ్ ది రైట్ ప్లేస్ టూ ప్లే ఆల్ ది ఫైట్స్" అంది సుమలత కన్ను గొడుతూ

బెడ్ మీద మోకాళ్ల మీద ఎదురెదురుగా నిలబడ్డారిద్దరూ.

రెండు చేతుల్నీ కలగలిపి శక్తికొద్దీ ఒకరినొకరు ఓడించుకోవాలనే పంతంతో యుద్ధం మొదలైంది.

మల్లెపువ్వులా... సుకుమారంగా కన్పించే భార్యచేతి వేళ్ళతో అంత బలం ఎక్కడిదో అర్థంకాక తన శక్తినంతా ఉపయోగిస్తున్నాడతను.

గాఢంగా హత్తుకుంటే ఎక్కడ కందిపోతుందోనని బెంగపడే తన ఊహకి భిన్నంగా రెండు చేతులనీ తన మెడకి బిగించి వెనక్కి తోసేస్తూ ఆడవస్తాదులా మీద పడుతూన్న సుమలతని చూస్తుంటే మతిపోతోందతడికి. తనని కింద పడేసి బెడ్‌కి నొక్కేసి ఆమె ఓడించేందుకు సిద్ధపడుతూండటం గమనించగానే ప్రకాష్‌లో మగాడు నిద్రలేచాడు.



**మరో జంధ్యాల ఏవీఎస్**

మంచి కమేడియన్‌గా పేరు తెచ్చుకున్న ఏవీయస్‌కి దర్శకత్వం చేసే అవకాశం వచ్చింది. ఆ అవకాశం ఇచ్చిన వ్యక్తి రామానాయుడు. ఆ చిత్రంలో బ్రహ్మానందం, ఏవీయస్‌లు హీరోలు. జర్నలిస్టుగా జీవితం ప్రారంభించిన ఏవీయస్ కెరీర్‌లో ఇదొక మంచి మలుపు. హిట్టయితే మరో జంధ్యాల కాగలడని ఇండస్ట్రీ వర్గాలంటున్నాయి.

- ఎమ్. నర్సింహారావు.

పెళ్లాం ముందు కుస్తీ పోటీలో ఓడిపోవడమా... నెవర్... అంతే... ఆ ఆలోచన వచ్చిన మరుక్షణం ప్రకాశం పాతికేళ్ల మగాడైపోయాడు.

ఆ చేతుల్లో శక్తిని ప్రతిఘటించడానికి సుమలతలో శక్తి చాలటం లేదు. ఇన్నాళ్లూ తన మీద నాజూగ్గా కదిలిన చేతులు రఫ్‌గా, వైల్డ్‌గా నొక్కేస్తుంటే ఊపిరాడం లేదామెకి.

అయినా ఆ ఓటమి థ్రిల్లింగ్‌గా ఉంది.

గభాల్న ఆమెని వెల్లకిలా తోసి పొట్ట మీద కూచుని తలకి రెండువేపులా ఆమె చేతుల్ని దిండుకి అదిమి పడుతూ అన్నాడు ఉక్రోషంగా.

"చెప్పు... ఓడిపోయినట్టేనా..."

"ఊహూ..." పంతంగా అందామె పళ్లని బిగిస్తూ.

ఆశ్చర్యపోతూనే చేతుల మీది పట్టుని బిగిస్తున్నాడు ప్రకాశం. ఇన్నాళ్లూ అందంగా, నాజూగ్గా, సుకుమారంగా కనిపించే సుమలత యింత ఫోర్స్‌ని తట్టుకోగలుగుతోందా... తను 'పువ్వులా' అపురూపంగా చూసుకోవడం కన్నా యిలా 'ఎగ్రెసివ్‌గా' చెలరేగిపోవడాన్నే యిష్టపడుతోందా!

మల్లయుద్ధం శృంగార యుద్ధంగా ఎప్పుడు మారిందో వాళ్లకే తెలియదు.

నఖక్షతాలా... దంత క్షతాలా... శృంగార కూజితాలా... అలసటతో కూడిన మూలుగులా... చిట్లి పోతున్న గాజులా... పగిలిపోతున్న ముక్కలా... నలిగిపోతున్న చర్మమా... కమిలిపోతున్న అంగాలా... ఏదైతేనేం...

పూర్తిగా తన విశ్వరూపంలో ఆమెని ఉక్కిరి బిక్కిరి చేస్తూ అన్నాడు ...లో.

"ఇప్పటికైనా ఒప్పుకో ఓడి.. యాన..

మెరిసే కళ్లతో మరింతగా రెచ్చగొడుతూ అందామె మత్తుగా.

"చూద్దాం...మూణ్ణిమిషాల్లో వదిలేసి మీరే లేచిపోకపోతే..."

ప్రకాశం ఆ తర్వాత శరవేగంతో కదిలే జవనాశ్వమే అయ్యాడు. విరుచుకుపడ్డ ఉప్పెనే అయ్యాడు. పావుగంట తర్వాత...

బెడ్ మీద చిట్లిపడిన గాజు పెంకు నొదాన్ని చేత్తో తీసుకుని అనాచ్ఛాదితంగా ఉన్న అతడి జబ్బ మీద గీరుతోంది సుమ... అలసటగా చూస్తూ.

"రాక్షసీ... రక్తం వస్తుంది. గీసుకుపోతే... ఛస్తాను..." భయం నటిస్తున్నాడతను.

"నువ్వు చావకూడదంటే నన్ను చంపెయ్... కిల్‌మీ ఎగైన్" అతడి తలని నగ్నంగా ఉన్న తన రొమ్ములకేసి హత్తుకుంటూ అందామె డ్రీమీగా! ●